# యుద్దెం

**నాం**చేరు ఆ మద్దెన అంత జబ్బునబడి లెగిసినాల్నుంచి మడిసి మాసరా మార్టం, పెల్లాం యీరికీ మనసు యిసిగింది, కూతురు ఎంకట్సుబ్బికి ముత్తాబులకు కనాకట్టమయింది, అల్లుడు అక్కులాయికీ అలకల్లెగిసినై, మంచీ సె(బకు యీల్లందర్నీ కనిబెట్టుకుండ ముసలాయికీ వుసారు మల్లింది.

తను బొమ్మలాటలే ఆడేడో, డబ్బే సంపాయించాడో, పేరే పెసిద్దయిందో! యిదదీ అదిదీ ఏది ఏలాందయిందీ తేలవను యీలవనియిశారాల్లో వుండాడు నాంచేరు.

"సీసీ–యీ నేడయ్యా?"

పొయిపొగ వూపిరాడకుండా ముక్కునా నోట్న పలుటంలో ఎనిపే ఎనిపే దొగ్గలాకు పొప్పును ఆపన్న ఆణ్ణేబారేసి, ఆ ఎనిపే తెడ్డు సేత్తో పొగ యిదిలిచ్చుకోటంలో పొప్పు కారం కారంగా మొగాన ఆడీడ రాసుకుంటా సీదర బాదరగా 'ఆఛ్చీ, యీఛ్చీ' అంటా తుమ్ముతా ఒల్లునెట్టుకుంటా ఎటనవుతే ఏంటీ తలబడి ఎదటాపడ్డ ముసలాయి నాపెర్నేసింది. నాంచేరు పెల్లాం యీరి.

"ఏందమ్మదీ! ఒల్లట్టిరుసుకుంటావ్? ఇల్డీడనే వుండాడు మ(రిసెట్టు కింద."

"సూత్తుండావయ్యా, ఆ మడి సావజాన కూకోటం?"

ఏసిన ముసుగు సెవిపాయలగుండా మెల్దీసి మోకాల్లమీనగుండా ఒల్లంతటా కప్పేసుకుని, ద్యానం ఏకాడుండా, యీరి ఎగురుడు అట్ట రెప్పవేసి, యిదికాదు అదనుకుంటా, మరోకాడకు ద్యానం బారుసేసి, ఆల్లింటికి అవకాడగా వుండ మ(రిసెట్టుకింద కూకు నుండాడు నాంచేరు.

"ఏందియ్యా, నూ యీ కూకోటం?"

"ఏందమ్మోవ్!"

"యిదేందమ్మా యీ మడిసీ! బొమ్మలాట చంగ తట్టుంచు. అట్ట ముసుకేసుక్కూకోబోతే ఆ కాలవ గట్టుకెల్లి శాపలు పట్టక రారాదూ, కాత్తె తుంగ కోసక రారాదూ! ఎండుమిరబగాయలని లబోదిబో కొట్టుకుంటండా తేదేం! అక్కులాయి మటుకు

ఎన్నాలని సత్తాదూ? ఏకాడికి దీపచ్చెమ్మాలె కూకుని-చరేగానీ, యిదేంది! అక్కులాయిని నాగచ్చొరం వాయిత్తా నన్నావంట ఏంపుట్టిందయ్యా నీకూ, సాఁ్రాయికిమల్లె ఓసోట కూసోకా?"

"వాసిపాయే, ఎంౘకాయి మొగం నువూ! ఆణ్ణి లంకేసు కొత్తుండావు గానీ!"

"అటనే అందువులే, తీసుకుంటా పెంజేరి మొగవేఁసుకుని! సిన్నెదవ, ఆడ్తో నీకేం పనొచ్చిందంట! నలుగుర్లో నంటయ్యా అల్లుణ్ణి నాగచ్చొరాలు పద్తానంటం? ముడుసాలె కాఁ్రాకుండా-"

"వాసివుండే! కొప్పుద్దన్నే వోళ్ళులేకా! మిడ్డెదవ ఎంతకంటం వుంటే మటుకు ఏలాపాలా లేకండా కట్టపడి సేసిన పదాలు ఆవజాన వరసదప్పి వాయిత్తాడంటే? పానీలె, మొండోడని కాత్తె సరసంగానే 'ఒరె యిట్టాగాదురా' అన్నా. 'వుం దాతల' అన్నాడు. యీడికి తరిబీదిచ్చింది యిందుకా అనుకుండా. ఆడకదయిందీ? లచ్చనాసాఁవి పదాలకాడంటే తప్పుడు కూతలు కూసేదీ, యిన్నాల్నుండి ఆడికి నూరిపోత్తే! తప్పురా, అన్నా! 'కొత్త పద్ధతి లేవయ్యోవ్' అని నాకంటే సెప్పటం? పాయదీసి మడ్డెట్టి సితగపొడవద్దంటే, కోల్కొక్కరాయి ఎదవను? 'వాయి పావయ్యోవ్, సూశాంగారి' అన్నాడే! యీణ్ణి సొరంతోటే పానివ్వాలంటే-"

"బానేవుంది, బజార్నబడి నలుగురు నవ్వను! ఎంతసెడ్డా అల్లుడే, వుండ ఓ కూతురూ బాగుంద దనంటయ్యా, నువ్వీపన్లు సెయిటం? ఎల్లిపోతానని ఆడెందు కనాల్సొచ్చిందీ, సాగదియ్యను నాసావు ఎందుకట్ట కావాలా! నీ యిశారాలేందో, నీ నచ్చిత్రాలు లెక్క పెట్టటాలేందో, సెవులు ఏల్లాడేసుకుని ముప్పూటా కూసోటవేందో, ఆడ కూడుమటుకు కాసుక్కొసోలేదు. సెప్పొద్దూ! తిరిగి నన్నాలు తిరిగి మూటల్తో తెచ్చుకుని తీసుకున్నన్నాలూ తీసుకుండావా! సేసినన్నాలూ సేయించుకుండావా, యిగ కాల్లు బార్జాపి కూకుండావు దేనికీకాకుండా. నీలెక్కలేందో, నీయవారాలేందో, సంపాయించి నన్నాలూ ఓరికి దారబోశావో యామో, వుప్పుడు నీకు ఆటలంటేనే పట్టిచ్చుకోకుంటివి, ఓ సెంప మాడిసత్తా వుంటె! యాలకుమటు కొచ్చి కూకుంటావు తినను, దొప్పలుసాత్తా."

"యిదిగో యిటు జూసి మాట్లాడు? యీవజాన నీయవారాలేందో తేలవాల్చిందే! వుప్పుడు నూ పొప్పుతెడ్డేసుకు ఎందుగ్గా నొచ్చినట్టొ? యిటుసూదు! యిన్నాలమించీ సూత్తాండాగా మీయాటా! ఓయ్, నాంచేరుగాడ్తో యవారా లేందనుకుండారో! యీడ యింకా నల్లరకతం వుందనుకోల్చిందే, తెలవలా? యిదుగో యీసోటు నే కరీదిచ్చికొన్నా. యీ యిల్లు నే గట్టిచ్చా. ఆడ కదయిందీ? వుప్పుడు నే తీసుకుంటా వూరకకాకుండా ననేగా నీ గెంగిరెద్దాటా? యీ మాటిను! ఈ పన్న నువు ఎల్లు. ఎల్లి పోతులూర్లో వుండ మునిసీబు కోటీస్సెరసాములోన్నవుతే ఏం, ఆడుండే వోర్నవుతే ఏం, ఎల్లి అడుగు.

నాంచేరుగాడి రావణాసుర్లోరి యుద్దెం ఎట రకతం కక్కిందీ, ఆ దెబ్బకు మునిసీబుగారు సిత్తయి బంగారపు రచ్చరేకు లెట్టించ్చిందీ–'

"నువ్వేనట్టా, మే మ్మటుకాడలా–"

"వుండూ–నువుం డాతల! యిను ! అయిందీ ! వుల్లిపురంలో వరాల్చెట్టి ముంగల ఆ మహాజనంలో, నే పద్మూహంబన్ని ఆట ఆడ్తంటే, ఆట మద్దెన వరాల్చెట్టి లెగిసి, ఈ నాంచేరుగాడికి నాలుగువరాలు పెజెంటు సేసి, ఏవఁన్నాడూ? పో; ఎల్లి తెల్చుకురా, వుండు–ఆయవదానంలో, పోలాయి పుల్లాయి ముటాలు నోళ్ళు తెరవలేదంటే నీ ఎడంకాలి జోడు తీసుకు తన్ను, ఒద్దంటే అప్పుడను, మీసం మెలేసుకు తిరిగా! ఓయ్! వూరకనే తిరిగానంటా? మొగాణ్ణనిపించుకు తిరిగా! సంపాయించా. అట్టాగాదంటే, మీరు కులికిందీ? పో, తిన్నారనుకుంటా! కాలదర్మాన కాయలాపడ్డాను. వుప్పుడు కాదంటే మీసంచు యవారం బయటి కెల్లు కొచ్చిందీ? తెగతిన మరిగీ, ఈడు కాత్తె తిరుగుణ్ణపద్తే, గోసీ లిప్పుతారంటే? ఈ అక్కులాయి ఎదవ ఏడుత్తా నాలుగు డబ్బులు పెట్టినంతమాత్రాన ఈడ, అసలోడు ఆడదయినట్టంటే? ఇదుగో, ఈదారప్పోగు అట్ట ఒదిలేత్తా, ఆడు బెట్టిన కానీకాసుల మీన. కాత్తె ఎడం తగిలేతలికి, ఒక్కోల్లకు నడువుఁలు సల్లొదిలి, పన్జేసుకు బతకాలంటే పడిసత్తారంటే? మిటకరిత్తా, పొప్పు తెద్దేసుకుని ఎగురుకుంటా ఒచ్చా? పా అవకడకు. ఇది ఎప్పటికైనా నుప్పు తునకను కోల్చిందే!"

"ఆచ్చి", అనో తుమ్మదులిపేసి దొగ్గలాకు పప్పుకూరకాడికి దొల్లుకుంటా ఎల్లింది ఈరి.

* * *

ఎఱ్రపంచ కట్టాడు. పైన గళ్ళ కండవా మడ్తేశాడు. గొబ్బిర్చవుఁరు బట్టించి, ముంగలజుల్పాలు, ఎనకజుత్తుముడి అనగ దువ్వాడు. సెవులకు కమ్మలు, సేతిన బెత్తం, కాల్లకు కిఱ్ఱుసెప్పులు, దూలవాఁలె తాటికంబవాఁలె వూల్లోకి బయలెల్లాడు నాంచేరు.

"ఏం నాంచారయ్యోవ్, కాత్తె సుమారుగుందా?" అ నోమంగలాయిన. "వాసి, నాంచారయ్యోవ్!" అని ఆల్లమ్మతో ఓ కుమ్మరమ్మాయి. "ఏం దురగమ్మోవ్ బాగుండా?" అనడిగాడు నాంచేరు తలుపుసాట్నుండ ఆ కుమ్మరి మడిసితో. "ఆ! కాత్తె, నయఁ వేరా?" అందా మడిసి తలుపోరగా సేసుకుని. "ఆ, మల్లీ కనిపిత్తాగా!" అనేసి ముందుకు నడిశాడు నాంచేరు. "మల్లీ పీరు బజార్న పడ్డదే!" అంటూ మోతాచ్చాయిబు.

"ఏంరోవ్, నాంచేరూ. బాగుణ్ణట్టేనా?" ఆ వెంకట్చుబ్బయ్యగారు. అని ఓవిదానేంటి, ఆనాటికి మల్లీ నాంచేరు నాలుగు ఈదులా నలుగుర్నీ సూత్తా, వూరాసన సందులుగొందులా పీలుత్తా వుసారుగా తిరుగుతుండాడు.

"నాంచేరయ్యోవ్"

ఎనక్కు తిరిగి సూశాడు నాంచేరు, ఎవరబ్బా అంటా పరీచ్ఛగా- కడాకు పోతులూరి జంగవోఁరబ్బాయిని గురుతుపట్టి, "బాగుండా వఁటియ్యా, జంగవయ్యా?"

"ఎన్నాలకు ఎన్నాలకు నాంచారయ్యా? నూ శాన్నాలు కాయలా బడ్డావంట! ఈ మద్దెనే మామునుసుబోరు నీ యిసయం అంటంటే యిన్నా. వాసిదీనెమ్మ. నువు ఆ సివర్న ఏం యుద్దెం ఆడావు, నాంచారయ్యా! ఇప్పటికీ కల్లముంగ లాడ్తుండ దాయాట! రకతం కక్కిందన్నారంటే నమ్ము. నాలుగేళ్లు కాలేదంటా వుప్పటికి?"

"కాలా మరీ! ఆడ మనోరంత బాగుండారుగా? మల్లీ ఎటన్నా బయలెల్లక తప్పేటట్టులా. ఏదీ, ఈ మద్దె మత్తిరంలేక యాడకీ కదలకనే పోతినీ!"

"ఇదిగో, నాంచారయ్యోవ్? ఈ సంకురేత్రిముంగలగా మా వూరోసారి నూ రాల్సిందే, సెప్పొద్దూ!"

"ఆఁ రాకేంసేత్తాంలే, బతికిబాగుండాల గాని?"

"అట్ట కాదులే, నూ రాల్సిందే! అడ్డా కెందుకూ. నూ కూశాలగుండావని మా మునుసుబోరింటే గాలిపడగల్లా గొదల్దూ, మోతాచ్చాయిబుల్నీ యాల కల్లా? హుఁహుఁ ! నవ్వొచ్చుద్ది వుప్పుడుకీ, ఆడాడ మీ ఆసిగం తలసకుంటంటే! మీ ముటాంతావున్నట్టేగా? ఇదుగో, ఈ పనేందో సూసుకుని ఇయ్యాలే ఎల్లనూ మా వూరూ? నీకెందు కాడ గబ్బులెగుపుతాగా!"

* * *

"ఒరే నే నేది కాదంటారా, అక్కులూ? కాయలాపడ్డానక పేసీలొచ్చినై గాని- అస లెందుకు రావాలంటా? ఎన్నాలు ఆటలాల్లేదూ. ఎన్నాలు ఓరి కోరు సరసంగా పాలేదు? ఎంత సెడ్డా, నే నీకు మావఁనే గదంట్రా! ఒకేల రానే ఒచ్చినైరా. పేసీలూ? నేను నీకు మావఁనే కదంట్రా? పోతులూరు మునిసీబు రామని కబురుసేసె! ఎంతర్రా. నాల్రోజులు సార్బీసు యిచ్చేతినా మల్లీ కాత్తె గట్టిబడి, ఆనక ఎల్లి ఆడ వర్చం కురిపియ్యనంట్రా! కాదంటా. అక్కులూ?"

"నే సెబుతున్నా యిను మాఁవా - నేను నీకన్న ఎంత సిన్నోణ్ణయినా, నాక్కూడా కాత్తె గేనం రాల్సిందేగా యీయాలకూ?"

"కాదన్నా నంట్రా?"

"నేనూ కాసినికూసిని యిన్ని పదాలు ఆ డీడ నేర్చుకుండా నంటావా కాదంటావా-?"

"అదిగో, ఆడే సరసంగా పొమ్మనేది నేను. యింటిర్నా, అక్కులు? మనం మనవంతా ఓటంటారా. నువు సొట్న ఎన్ని బొతికినా. ముంగల తరిబీదు నాకాడే కాదంట్రా తిన్నదీ? ఓముటా వుందంటే, ఎవుడో ఓడు గీసినగీత అవకాడకు దాటి పోగూడ్దన్నమాట, అయిందీ–"

"ఏం దా అయిందీ? లాబాలన్నీ నిన్నే గుంజుకోమనా. నాకూ పెల్లాం వుందయ్యోవ్!"

"శాశా! సంపు ఎదవను. నీసెప్పన్లకు పొల్బద్దే! ఆమాత్రం ఎట్టనో సద్దుకోనూ? నాకు మటుకు తెలవదంట్రా."

"ఎనక, వోపాలి కమ్మలెద్దిత్తానంటివే నాకూ?" అంది కూతురు యెంకట్చుబ్బి, సందు సూసుకుని.

"వాసి నువుండే. యావారాల మద్దెన దరువాలె!" అని యిసిగాడు నాంచేరు.

"దాన్ననమాకయ్యోవ్, పిల్లముండ, దానికేం తెలవదు, అయ్యియ్యా కావాలంటం తప్ప!" అంది యీరి, ఎంటనే అందుకుని.

"నువ్వేందే, సింతపొందు రుద్దినట్టు పెతిదానికీ? ఆ సీకట్లో కూకోరాదూ, పేడకువ్వాలె? నువ్వుండాడ–అదిరా యవారం. అక్కులూ! ఎంతదెచ్చినా మన జనాబాకే కదంట్రా? మొదులు మన సంపాద నెంత! ఏకాడికైనా ముటామీనా గురుండాల్రా, అక్కులూ, పక్కోళ్లు నోళ్లు తెరవను యీ లవుద్దంట్రా, ఈవజా నో కట్టు మీనుంటే?"

"నే సెప్పేదంతే, మావాఁ. ఎంత నీకూతురైనా నా పేల్లావేఁగందా? దేనికైనా కరుసు మాకూ వుంటుందా, ఎంత కలిసుండా, పేసీల్లేకండాబోతే ఏనాటికైనా సుకం వుంటది."

"అదిగదీ నేననేది" అంది యీరి, యవారం ఓ యిదానాని కొచ్చినట్టు గెహించి.

"వాసి పాయే. పీతమొకం నువ్వా. అంతేర్నా, అక్కులూ మాట చరుదుకు పోటం కావాలి ఏకాడికైనా. కరుజులుంటై సూడూ? ముసలాయి గాడుండాడు. పానీ ఎటనో సద్దుకు పోక తప్పుద్దెట్టా?"

"ముసలాయి డబ్బులిట బారేయ్ నేనిత్తా. ఆతలాడు లబోదిబోకొట్టుకుంటాడు" అంది యీరి బద్రంగా.

"సితగ బొడుత్తా, తంటా లెవరాలు కదిపావంటె–టపేర్లంజా!"

* * *

ఆ రేత్రి పోతులూరు సెరువుగెట్టు దెగ్గిర జూవిసెట్టుకింద జనం కిటికిట్లాడ్తుండది.

నాంచేరు రావఁరావణా యుద్దెం సూడను వూరి జనవంతా వుసారుగా తోసుకు నొత్తుండారు. నాలుగు సమచ్చరాల కిందట సివరసారి ఈ యుద్దాన్ని సూసిన ఈ వూరి జనం మద్దెన అంత కాలీ తగిలి, ఈనాడు పెదానంగా మునిసీబు గారు నాంచేర్ను రావించటంతో జనం మరింత అట్టాసంగా సేరి కూకుండారు, ఆటపందిర్ని పెటా పెట్లాడిత్తా.

తెరముంగల మూడునాలుగు లాందర్లు సరిది, లోపట్నుంచి, తెరముంగలకు అప్పుడే బొమ్మల్ని కా(నానీకుండా, ఓ సిన్న లాందరేసుకుని బొమ్మలన్నీ నెట్టాల్సినోట్ని తెరమీనకు సరుదుతుండాడు ముసలాయి, మిగతా ముటాకన్నా ముంగలగా కూడు దినొచ్చి.

జంగవోఁరబ్బాయి తెల్లరేకలు దిద్ది, తడిక సందులకుండా తలకాయిమటుకు లోనకు నెట్టి 'నాంచారయ్యోళ్ళు యింకా రాలే దెట్టా?" అని ముసలాయి నడిగాడు సొరవున్నాడికి మల్లే.

"ఎవురయ్యా నూ, మొగానావజాన ముగ్గులేసుకు యిప్పట్నుంచీ కంత లెతుకుతుండావ్? ముగ్గుబుట్ట తియ్. పాఁవుకర్రకు పన్దగిలే ముంగలగా" అన్నాడు ముసలాయి, పెత్తనం సెలాయిత్తా.

"ఆఁ, నేజంగవోరబ్బాయిన్లే. ముంగలగా నీ తుట్టెమొగాన్నో పాలి సూసి పోదావఁ ని యిటొచ్చానూ! యిది పోతులూరుగానీ, ముసిలే సాలెయిక, కాత్తె కనిపెట్టి పోవయ్యోవ్, నువు ఎవురువోగాని, ముసలాయినా."

ముసలాయి మూలలకాడ సరిది, తడిక సందులకాడికి ఎల్లెతలికి, ఆడావుడిగా నాంచేరూ, ఎనకాల్తే యీరి, ఎంకట్చుబ్బీ, ఆల్లనంటుకుని అక్కులూ లోనకొచ్చారు. మునిసీబుగారింట్లో బోజనాలు సేసి.

"ఏందిరా, మా గొనుగుతా పనంతా ఆవజాన యిడిసేసి గత్తీలు తిరుగుతుండావ్? మునిసీబు గారొత్తుండారు. సప్పుసప్పున కానీండి!" అంటా పాం,ఊనే ఆదరాబాదరా ఆటబద్దల్ని తెరమీద బొమ్మలకు పిన్నీసులు గుచ్చటం సాగించాడు, పని నందుకోమంటా పక్కోరికి సైగలు సేత్తా.

యీరి సల్లాగా నాంచేరుకాడికి సేరి, "ఆటకాత్తె కనిబెట్టి పోనివయ్యోవ్, దూకుడుమీనుండావు గాని? అని సెవినేసింది. "నువ్వేందే నక్కేరు బంకకుమల్లే పట్టుకుని సాగదీత్తుండావూ; నీ బంగారక్క యవారవేందో సూసుకో?" అంటా తోసేసుకుని, "ఏదిది, యిదది" అనుకుంటా, పనిన·తవుల్లాడు కుంటండాడు, నాంచేరు వుసారుమీన.

పోతులూరు మోతాచ్చాయిబు బిరుసుగెడ్డం లోనకు నెట్టి, "రైటె! బేగీ కానిచ్చెయ్ నాంచారయ్యా, మునుసుబ్ కీ వొచ్చీ కూకుండార్" అని, ఆ యిసయం మునిసీబుకు

సెప్పి, ఆరి ఆదరు పెకారం అల్లరిసిల్లర జనాన్ని ఆడీడ తట్టి, తెర ముంగల నిలబడి ఈ విధంగా సెప్పాడు :

మల్లీ నాల్గుసమచ్చరాలగ్గాను ఈ నాంచేరు ముటా రాటం అయిందనీ, మునుసుబ్‌గారు, ఇంకా పెద్దపెద్దోరు ఆటసూడను పెత్తేకం గొచ్చారనీ, కాత్తె పిల్లల్సొద యిన్రానీకుండా సూత్తా, యుద్దం మొదల బెట్టబోతుండారు గనక, బద్రంగా వుండాల్సిందిగా మునుసుబ్‌గారు సెబ్తుండారోహో!" అనేసి తన సోటుకెల్లి కూకుండాడు, తెరిపిగా తెరకాపడ్తా.

బయటతట్టు లాందర్లార్పెయటం, లోపడ దీటీలు ముట్టియటం ఓపాలే జరిగేతలికి, యుద్దానికి ముంగలగా ఈరి కంటంతో బాటు, ఆడుకుంటా బంగారక్కా పెత్తచ్చమయింది తెర మీన.

"ముక్కు సూడు ముక్కందము సూడు; ముక్కునుండా నా ముద్దు పోగును సూడూ, బంగారూ నా పేరు సుంగారవతీనమ్మా, బామలారా."

"గొప్ప పెబువులుండారు బంగారక్కా, సెయ్యెత్తి దండంబెట్టు బంగారక్క, మిమ్మల్నందర్నీ ఆదరించి ఈయాట నే యిత్తుండ, శ్రీ మునిసీబుగార్కి అనేక పెమానాలు సెయి బంగారక్కా."

"ఆ నాయిదంగా సబోరిని ఇశారించి, ఆటలాడి, పాటల్పాడి, అల్లుడు కేతిగాడ్కి రాంవరావంణా యుద్దెం సూపించను, మొగుడు జుట్టుపోలిగాడు రాకతలికే, కేతిగాణ్ణి ఎతుక్కుంటాబోయింది బంగారక్క సింగారముగనూ".

యిం కూసేపుటికి మరికొన్ని దివిటీలు ఎలిగి నాలుగుపక్కలా ఎల్తురు సద్దుకునేతలికి, మొత్తం యుద్దె భూమి కల్ల కాపడింది. యిటుపక్కగా, స్రీరావులోరు, లచ్చునాసాంవి, ఆంజినేయుల్తో కలుపుకుని కోతిమూకలూ, అటు పక్కగా రావంణాబెమ్మా, ఇబీసన కుంబకర్నుల్తోటి రాచ్చస మూకలూ యుద్దానికి తయారుగా వుండారు, సెలనం లేకుండా, ఎనక దివిటీల ఎల్తురుకు ఒకే దృష్టితో మెరుత్తా.

యుద్దానికి తయారవుతా, వుసారుకు సిందుల్దొక్కుతుండ నాంచేర్ను ఈరి సల్లగా సవరదీత్తా "ఆడాడ అల్లుణ్ణి కనిబెద్తా, అణ్ణెం అనక, కాత్తె ఆడ్తో సుమారుగా పా వయ్యోవ్", అని మల్లీ అదిలిచ్చింది.

"వాసి, నువ్వేందే నాకు, ఆరంబం కాదా? ఆట సుమారుగా పాకపానీ, మీ ఒల్లు నారదీత్తా."

"నువు ముంగలగా తూలమాకయ్యా, యిదేందో పెడద్రంగా వుందీ?"

"సెక్క యిరుగుద్ది! సుబమా అంటా – నా కసలే తిక్క రేగుతుండది, పా

ఈణ్ణుంచి. వొరె, అట్ట నీలు కారుత్తా నిలబడ్తా వేందిరా? పోయి, రాములోరి చంగతేందో సూడకా?" అని అక్కులు ఇదిలిత్తా, తనెల్లి రాఁవణాబ్బెంవను బట్టాడు, కాల్లకింద లయసెక్కను సరిచూసుకుంటా.

అక్కులు గంభీరంగా పెల్లాం ఎంకటుచ్చిబ్బిని దెగ్గిరగా వుండమని సైగ సేత్తా, ఎల్లి రాములోర్ని బట్టాడు, కింద సెక్కను వాలుగా సూసుకుంటా.

డబ్బాలు డబడబ లాణ్ణెయ్? సెక్కలు కటకట్లాణ్ణెయ్! "ఆహహహహా! వువ్వాహూహూహో? యీక్లి యీక్లి!" అంటా యింతకారం సేశాడు నాంచేరు, ఆటపందిర్నీ, అక్కులాయినీ ఒనికిత్తా.

యుద్దెం ఆరంబఁవయింది.

"హే సీరామసెంద్రా?" అని కాలికింద సెక్కను తపీమని లయగా తొక్కాడు నాంచేరు.

"హా రావణా!" అన్నాడు అక్కులు కిందకాలు లెగవక.

"మాట శొట్టంగరానీ, ఎదవా-నీకు సీతామ్మోరుకావాలా సీరామసెంద్రా?"

"కావాలి, రావణా"

"నాసెదవా, జావగారుత్తావ్ నోటెంటా? యిరగబొడుత్తా సొంగ గార్చావంటే. పా ఆతల్కి-రావణోర్ని పట్టు" అని అక్కులాయిని రావణోరికల్లి నెట్టి, తనెల్లి రాములోర్ని బట్టాడు నాంచేరు.

"ఏయీ రావణాబ్బెమ్మా! నీకు నరకంలో కూడా తావులేదోయీ!"

"నీకు యాడాలేదు."

"యిను? నా సీతమ్మోర్ని నువు సెరబట్టావు?"

"నాకు శానా అగసాట్లగా వుంది."

"మాట కరకట్టుగారానీ, ఎదవా-యిగ నిను సచ్చినా యిడువను రావణా!"

"నువు అన్నాయంగా సత్తావు, సీరామా!"

"ఆఁ ఆఁ ఆఁ!"

"యియ్యి హి హి హు హో!"

"జూటాకోరెదవా, నూ నాకాడా!" పెల్‌మంది అక్కులాయికి. సెక్క లెగిసింది అంతరిచ్చానికి - తోసుకుని రెండయింది నాంచేరు నెత్తిమీన-కూలి పొయ్యాడు యుద్దెబూమిన. రకతం కక్కింది యుద్దెబూమి-కీసుమంది ఈరికంటం. తడిక సందుల్న జంగమోరబ్బాయి జావైపొయ్యాడు.